క్లుప్తంగా

1న క్రికెట్ పోటీలు

బనగానపల్లె : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెద్దకుమారుడ దివంగత కాటసాని నాగార్జునరెడ్డి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీన నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభిస్తున్నట్లు టోర్నమెంట్ ఇన్‌చార్జ్‌లు సుధర్శన్‌రెడ్డి, దుర్గప్రసాద్ తెలిపారు. విజేత జట్లకు వరుసగా రూ.లక్ష, రూ 50వేలు, రూ.20వేలు, రూ.10వేలు చొప్పున నాగార్జునరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అందజేస్తామన్నారు. బుధవారం రాత్రిలోపు జట్ల పేర్లను నమోదు చేసుకోవాల వారు తెలిపారు.

మంత్రిని సత్కరించిన ఎస్సీ, ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

బేతంచెర్ల: పట్టణంలోని దుర్గాపేట కాలనీకి చెందిన తిక్క వెంకటేశ్వర్లు డోన్ సబ్ డివిజన్ ఎస్సీ, ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నడ్డి శ్రీను, మురళీ, బాల శేఖర్, రమేష్ పాల్గొన్నారు.

సన్మానం



రాష్ట్ర వేర్ హౌసింగ్ డైరెక్టర్ బాబుల్ రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: రాష్ట్ర వేర్ హౌసింగ్ డైరెక్టర్‌గా ఎన్నికైన బాబుల్ రెడ్డిని డివిజన్ వేర్ హౌస్ మేనేజర్ రాజన్న ఆధ్వర్యంలో వేర్ హౌస సిబ్బంది సన్మానించారు. పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా సమస్యలను పరిష్కరించాలని ఆయనకు వేర్ హౌస్ సిబ్బంది వినతి పత్రం అందజేశారు.

డ్రైవర్లకు అవగాహన సదస్సు



డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌టీఓ క్రాంతికుమార్

డోన్ రూరల్ : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా డోన్ పట్టణం సమీపంలోని ఆర్‌టీఓ కార్యాలయంలో మంగళవారం ఆర్‌టీఓ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల బస్సు డ్రైవర్లకు, యాజమాన్యాలకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ బస్సులకు ఫిట్నెస్ అవసరాలను వివరించారు. డ్రైవింగ్ నిబంధనలు వివరించి తప్పక పాటించాలని సూచించారు.

విద్యుత్ సిబ్బందికి సన్మానం

కొలిమిగుండ్ల: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో మంగళవారం కోవెలకుంట్ల ఏడీ ఖాజావలి ఆధ్వర్యంలో సబ్‌డివిజన్ పరిధిలోని సిబ్బందికి సన్మానం చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా వంద శాతం విద్యుత్ బిల్లులు వసూలు చేసినందుకు కోవెలకుంట్లకు బెస్ట్ సబ్‌డివిజన్ అవార్డు లభించింది. ఈ మేరకు ఏఈలు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇంజినీర్లు, లైన్‌మెన్లను ఘనంగా సన్మానించారు. ఏఈలు మొదలు కొని క్షేత్ర స్థాయిలో లైన్‌మెన్‌ల వరకు అందరూ సమష్టిగా కృషి చేయడంతోనే వంద శాతం బిల్లులు వసూలు చేయగలిగామని ఏడీ చెప్పారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ



భూమి పూజ నిర్వహిస్తున్న సర్పంచ్ మెట్ల సరళ

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్‌ఎం కాంపౌండ్‌లో అభివృద్ధి పనులకు సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భూమి పూజ నిర్వహించారు. గతంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ శిథిలావస్థకు చేరుకోవడంతో రూ. 20లక్షలతో పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఈఓ గోపినాథ్, ట్రాన్స్‌కో ఏఈ రామమోహన్, కాంట్రాక్టర్ రమేష్, వార్డు మెంబర్ షరీఫ్, సచివాలయ కన్వీనర్లు గడ్డం వరప్రసాదరెడ్డి, చిక్కేపల్లి ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోన్‌లో చోరీ

డోన్ టౌన్ : పట్టణంలోని మాదన్న నగర్ నీటి ట్యాంకు సమీపంలో నివాసం ఉంటున్న శ్రీనివాసులు, కండక్టర్ ప్రమీల దంపతుల ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆసుపత్రి పనిమీద భార్యభర్తలు ఈ నెల 27న నంద్యాలకు వెళ్లారు. గమనించిన దొంగలు ఇంటి గేటు, ఇంటి తలుపుల తాళాలు చాకచక్యంగా పగుల గొట్టి దొంగతనం చేసారు. బీరువాలోని రెండు తులాల బంగారం ఆభరణాలు, రూ.20వేల తో పాటు విలువైన పట్టుచీరలు దోచుకెళ్లారు. మంగళవారం బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. పట్టణ ఎస్ఐ నగేష్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిసరాలను పరిశీలించి బాధితుడితో మాట్లాడి వివరాలు సేకరించారు.

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం

- అన్నదాతకు అండగా నిలుస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- పెట్టుబడి సాయం నుంచి దిగుబడులు విక్రయం వరకు సహకారం
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



చిన్నరాజుపాలెంతండాలో జలకళ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : వ్యవసాయ రంగానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, పెట్టుబడి సాయం నుంచి దిగుబడుల విక్రయం వరకు అన్నివిధాలా సహకారం అందజేస్తుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని, వారి ఆర్థికాభివృద్దే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మంగళవారం మండలంలోని చిన్నరాజుపాలెంతండా గ్రామంలో వైఎస్ఆర్ జలకళ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ఈ పథకం ద్వారా నియోజకవర్గంలో 750 మంది రైతులు లబ్ధిపొందారన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఉచితంగా బోరుతోపాటు మోటార్, విద్యుత్ కనెక్షన్ పరికరాలు అందజేస్తున్నామన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాల పంపిణీ, వ్యవసాయ పరికరాలు, దిగుబడులను మద్దతుధరతో కొనుగోలు చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రతియేటా రైతు భరోసా పథకం ద్వారా రూ.13,500 చొప్పున రైతులకు పెట్టుబడి సాయం అందజేస్తూ అండగా నిలుస్తుందన్నారు. అనుకోని పరిస్థితుల మూలంగా పంట నష్టం జరిగితే అదే సంవత్సరంలో రైతులకు పంటనష్టపరిహారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పంటబీమా మొత్తాన్ని వైఎస్సార్ ప్రభుత్వమే చెల్లిస్తు రైతులను ఆదుకుంటుందని వివరించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబులరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌పాలనలో రైతులకు అవసరమైన అన్నిసంక్షేమ ఫలాలు లభిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడలేనంతగా బనగానపల్లె నియోజకవర్గంలో జలకళ పథకం పూర్తిగా విజయవంతం అయ్యిందన్నారు. రైతు ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా వారు ప్రజలను కోరారు. అనంతరం ఎమ్మెల్యే కాటసానితో పాటు కాటసాని ఓబులరెడ్డిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మానసవీణ, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, ఎంపీడీఓ శివరామయ్య, డ్వామా ఏపీడీ శ్రీవిద్య, కుర్ని కార్పొరేషన్ డైరెక్టర్ శ్యామల దేవి, వైస్ ఎంపీపీ ఎంలక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వర్ నాయక్, ఉపసర్పంచ్ బాలనాయక్, నాయకులు రమేష్ నాయక్, సుబ్బానాయక్, శ్రీరాంనాయక్, శంకర్‌నాయక్, సోమ్లనాయక్, మిద్యానాయక్, మంగ్యానాయక్ దేసింగ్‌నాయక్, పసుపల సర్పంచ్ మోహన్‌బాబు, బండిబ్రహ్మానందరెడ్డి, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంగా మెలగాలి

బనగానపల్లె రూరల్ : షియా మతస్తులు ఐకమత్యంగా మెలగాలని, తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి బనగానపల్లె పట్టణంలోనికొండపేటలో ఎమ్మెల్యే పెద్దకుమారుడు కీశేలు కాటసాని నాగార్జున ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.35లక్షల ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సొంత నిధులతో నిర్మించిన ఇబాదత్‌ఖానాను(ప్రార్థన మందిరాన్ని) ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి, ఆయన సతీమణి కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబులరెడ్డి, సోదరుడు, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో ఎంతో మంది పేద ముస్లిం కుటుంబాలు సొంత ఇళ్లలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, దాదాపు 3,200 మందికి ఇంటి స్థలాలు పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేయగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అడ్డుకోవడం బాధాకరమన్నారు. న్యాయపోరాటంలోనూ విజయం సాధిస్తామని, పేదలందరికీ ఇంటి స్థలాలు అందజేయడంతో పాటు గృహాలు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కాటసాని జయమ్మ, కాటసాని ఓబులరెడ్డిలు మాట్లాడుతూ భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని, పేదలకు అండగా నిలుస్తామన్నారు. కాటసాని ప్రసాదరెడ్డి, బనగానపల్లె నవాబు వంశీయులు నవాబు మీర్‌ఫజల్ అలిఖాన్ తదితరులు మాట్లాడారు.

భవిష్యత్తులో ట్రస్ట్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం

కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి, ముస్లింలతో పాటు పేదలకు ఉచితం విద్యానందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. షియా మతస్తులు తమ పిల్లలను బాగా చదివించాలని సూచించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుటుంబ సభ్యులతోపాటు కాంట్రక్టర్ మద్దయ్య, ఇంజనీర్ మక్బుల్‌ను షియామతస్తులు సన్మానించారు. కార్యక్రమంలో షేక్ ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, భానుముక్కల రైతు సంఘం నాయకులు నీలిశ్రీనివాసులు జెడ్పీటీసీ లక్ష్మీ సుబ్బమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ, షియామతస్తులు సజ్జద్‌హుస్సేన్, ముర్తుజా, అబ్బాస్,మేహీది, మీర్ హుస్సేన్,లియాఖత్ తదితరులు పాల్గొన్నారు.



ఇబాదత్‌ఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, నవాబు మీర్‌ఫలల్‌అలిఖాన్

పది పరీక్షలపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న నరసయ్య

బనగానపల్లె : స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో మంగళవారం ప్రేరణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బీసీ సంక్షేమ శాఖ డోన్ డివిజన్ అధికారి నరసయ్య పది పరీక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడికి దూరంగా ఉండాలని, ప్రణాళికతో అభ్యసిస్తే వందశాతం ఉత్తీర్ణత సాధించవచ్చునని వ్యక్తిత్వ వికాస నిపుణులు నరేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వసతి గృహం సంక్షేమ అధికారులు సురేష్, నాగేంద్ర, మేరి, విద్యావతమ్మ, మునిరాజు, మధు, ఎక్బాల్, వెంకటన్న గౌడ్, చైతన్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభ పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

అవుకు: మండల కేంద్రం అవుకులోని ఆర్ఎంపీ యూనియన్ కార్యాలయంలో మంగళవారం గ్రామీణ వైద్యుల రాష్ట్ర మహాసభ పోస్టర్ల విడుదల చేశారు. ఫిబ్రవరి 4వ తేదీన విజయవాడ అనుమోలు గార్డెన్స్‌లో రాష్ట్రంలోని అన్ని గ్రామీణ వైద్యుల సంఘాలను ఐక్యత పరిచి భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సురేష్ బాబు, బాలుడు, నాగరాజు, సుబ్బరాయుడు, మోహన్, జయరాముడు, జిలానీ, నాగభూషణం, చిన్న, దుర్గ ప్రసాద్, మధు బాబు, సత్యనారాయణ రాజు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : పట్టణంలోని రాంభూపాల్‌నగర్ కాలనీలో అభయ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు అంబటి రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకట సుబ్బయ్య, భానుముక్కల సహకారం సంఘం చైర్మన్ నీలిశ్రీనివాసులు, ఈసారి యల్లయ్య, కృష్ణ, కుమార్, దేవరకొండరమేష్, శ్రీరాములు, రాందాసు, సుబ్బరాయుడు, రామాంజనేయులు వెంకటప్ప, బాదుల్లా బాలరాజు, నాగేష్, శేఖర్, మద్దిలేటి, నాగరాజు తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ ఫలాలు



గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బుగ్గన

బేతంచెర్ల: అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కిందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర వేర్ హసింగ్ డైరక్టర్ బాబుల్ రెడ్డి, ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలి, ఖాజా హుసేన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని యంబాయిలో సర్పంచ్ యుగంధర్ రెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరరావు, ఎంపీడీఓ వెంగన్న ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, 60 వేల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్‌ను వారు ప్రారంభించారు. అదేవిధంగా మజరా గ్రామమైన మండ్లవానిపల్లెలో 40 వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ప్రారంభించారు. ఈసందర్భంగా వారు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో గ్రామంలోని ప్రజలకు అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. విద్య, వైద్య, వ్యవసాయం, గ్రామ పరిపాలనలో దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. సమర్థవంతమైన పాలన కోసం రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోమారు ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, మాజీ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, కృష్ణారెడ్డి, వెంకిరెడ్డి, గోపాల్ రెడ్డి, చిక్కి చంద్రశేఖరప్ప, బాలుడు, బాల స్వామి నాయుడు, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిగ్రస్తులపై వివక్ష తగదు

కోవెలకుంట్ల: కుష్టువ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష తగదని రేవనూరు పీహెచ్‌సీ డాక్టర్ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం పీహెచ్‌సీ పరిధిలోని కలుగొట్ల, రేవనూరు, సౌదరదిన్నె, చిన్నకొప్పెర్ల గ్రామ సచివాలయాల పరిధిలో కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, చర్మం పొడిగా ఉండటం, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూత పడకపోవడం, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, చేతుల నుంచి వస్తువులు జారిపోవడం, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం వంటి లక్షణాలు కన్పిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

బనగానపల్లె రూరల్ : మండలంలోని కైప గ్రామ సచివాలయంలో కుష్టువ్యాధి పై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శివశంకరుడు కుష్టు లక్షణాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ప్రతాప్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అవుకు: మండల కేంద్రం అవుకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మగాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఉప్పలపాడు పీహెచ్‌సీ వైద్యులు యమున కుష్టు వ్యాధిపై అవగాహన పోస్టర్లను విడుదల చేశారు. కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఉపసర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో ఈఓ అశ్విన్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ వేణుగోపాల్‌రాజ్, పంచాయతీ కార్యదర్శులు హరి, మనోజ్, ఏఎన్‌ఎం వెంకటేశ్వరమ్మ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమ ఏర్పాటులో నిబంధనలు పాటించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్‌ఓ పుల్లయ్య

బనగానపల్లె రూరల్ : జిల్లా పరిశ్రమలు ఏర్పాటు చేయు యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని డీఆర్‌ఓ పుల్లయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని వెంకటాపురంలో సర్వే నంబరు 94లో 4.856 హెక్టార్లలో సున్న పౌడర్ వెలికి తీసేందుకు పారిశ్రామికవేత్త ఎస్ వెంకటరామిరెడ్డి లీజు కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో పర్యావరణపై ప్రజా అభిప్రాయ సేకరణ జరిగింది. కార్యక్రమానికి హాజరై డీఆర్‌ఓ పుల్లయ్య మాట్లాడుతూ పరిశ్రామల యాజమాన్యలు తమకు వచ్చే ఆదాయంలో పరిసర గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని, ఎక్కువగా మొక్కల పెంచి సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే స్థానికులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించాలన్నారు. సున్నపుపౌడర్ వాహనాల్లో తరలించే సమయంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి మునిప్రసాద్ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసి తదుపరి అనుమతి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పరిశ్రామికవేత్త ఎస్ వెంకటరామిరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, టీ శ్రీనివాసరెడ్డి తదితర పర్యవరణవేత్తలు, పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ అప్‌గ్రేడ్

కొలిమిగుండ్ల: శాంతి భద్రతలను మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలను చేపట్టింది. మూడు జిల్లాలకు సరిహద్దులో ఉన్న కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ ఉన్నతాధికారులు కొద్ది రోజుల క్రితం జీఓ నం 192 విడుదల చేశారు. కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ జిల్లా సరిహద్దుతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. 2009 బ్యాచ్‌కు చెందిన ఎస్ఐలకు ఇటీవల సీఐలుగా పదోన్నతి కల్పించారు. త్వరలోనే సీఐ స్థాయి అధికారిని స్టేషన్‌కు నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెండు నెలల క్రితమే భర్తీ చేయాల్సి ఉన్నా సాంకేతిక కారణాలతో ఆలస్యమైంది. అప్‌గ్రేడ్ స్టేషన్‌లో ఇకపై సీఐలు ఎస్‌హెచ్‌ఓలుగా వ్యవహరించనున్నారు. కొలిమిగుండ్ల సీఐగా వచ్చేందుకు చాలా పోటీ నెలకొన్నట్లు తెలుస్తుంది. వైఎస్సార్ కడప జిల్లా తలమంచిపట్నం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పని చేసిన గోపీనాథ్‌రెడ్డికి సీఐగా పదోన్నతి వచ్చింది. ఆయన కొలిమిగుండ్ల స్టేషన్‌కు సీఐగా వస్తున్నారనే చర్చ సాగుతోంది. కొలిమిగుండ్ల స్టేషన్ ఇప్పటి వరకు కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలో ఉండేది. మండల ప్రజలు సుమారు 50 కి.మీ దూరంలో ఉన్న కోవెలకుంట్ల సర్కిల్ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చేది. 2009లోనే కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసేందుకు దాదాపుగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర విభజన నేపథ్యంలో సమైక్యాంధ్రం ఉద్యమం మొదలు కావడంతో అప్పట్లో వాయిదా పడింది.

భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం



భూ హక్కు పట్టాను అందజేస్తున్న దృశ్యం

డోన్ రూరల్ : భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర మీట్‌కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం లక్ష్మంపల్లి గ్రామ ప్రజలకు జగనన్న భూ హక్కు పట్టాలను వారు అందజేశారు. ఏళ్ల తరబడి నెలకొన్న భూ సమస్యకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిష్కారం చూపుతున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, ఎంపీటీసీ ఓబులేష్, అధికారులు పాల్గొన్నారు.

జాతిపిత అడుగు జాడల్లో నడవాలి



జాతిపిత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధికారులు



బనగానపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు,మహిళలు

కోవెలకుంట్ల: జాతిపిత మహాత్మాగాంధీ అడుగు జాడల్లో యువత నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక అమ్మవారిశాల ఆవరణలోని జాతిపిత విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం అధ్యక్షుడు పెండేకంటి సుబ్రహ్మణ్యం, ఈఓ గోపినాథ్ గాంధీ త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు శిల్పా సుబ్రహ్మణ్యం, నాగరాజు, సన్నధి చంద్రశేఖర్, శేషఫణి, వెంకటసుబ్బయ్య, సత్యనారాయణ, కృష్ణమూర్తి, నందయ్య, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : జాతిపిత మహాత్మాగాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గాథంశెట్టి వేనుగోపాల్, సెక్రటరీ శ్రీరామవెంకట సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్యవైశ్య భవనంలో గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళర్పించిన అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ గా నిర్వహించారు. అనంతరం బస్టాండ్ రోడ్డులో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పీఎస్ఎస్ నారాయణ, నూకల విజయకుమార్, జక్కానాగరాజు, కాసులజంగంశెట్టి, నల్లగట్ల వెంకటేశ్వరు, చంద్రయ్య, బింగిమళ్ల హనుమాన్, శివయ్య, కిశోర్, బాలరామయ్య, గుండా రవికుమార్, గుండా సుబ్రజా తదితరులు పాల్గొన్నారు.



గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


డోన్ టౌన్ : పాతపేట జెడ్పీ హైస్కూల్లో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ త్యాగాలను ఈ సందర్భంగా హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి గుర్తు చేశారు.



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: స్థానిక అమ్మవారిశాలలో ఆర్యవైశ్యులు, వాసవీ, వనితా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుప్త, రమణ, సుబాషిణి, ఇందుమతి ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతిపి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కందగడ్డల మోహన్ రావు పిలుపునిచ్చారు. పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం వెంకట కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నంద్యాల రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు, డోన్ సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫీ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

బేతంచెర్ల: స్థానిక బనగానపల్లె రహదారిలో వెలసిన పుట్ట పెద్దమ్మకు మంగళవారం పుష్యమాసాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించి మహామంగళహారతి ఇచ్చారు. అదేవిధంగా అమ్మవారి శాలలో వాసవీ మాతకు, కొలుములపల్లె రహదారిలోని చౌడేశ్వరీ దేవి, సిమెంట్ నగర్‌లో వెలసిన సుంకులా పరమేశ్వరికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

పట్టణాభివృద్ధికి రూ. రూ.62 లక్షలు మంజూరు



సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్

డోన్ : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనరెడ్డి ఆదేశాల మేరకు డీఎఫ్ఎంటీ గ్రాంట్ కింద పట్టణాభివృద్ధికి జిల్లా కలెక్టర్ రూ.62 లక్షలు మంజూరు చేసారని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. డోన్ మున్సిపల్ సర్వ సభ్య సమావేశం మంగళవారం చైర్మన్ సప్తశైల రాజేష్ అధ్యక్షతన జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ ఈ నిధులతో 1 నుంచి 32 వ వార్డు వరకు ఇటీవల చేపట్టిన మంచినీటి పైపులైను నిర్మాణాల సందర్భంగా దెబ్బతిన్న రోడ్లను మరమత్తులు చేస్తామన్నారు. కంట్రాక్టు ఓవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మెడికల్ అలవెన్స్ కింద ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల వేతనంతో పాటు అదనంగా రూ. వెయ్యి చెల్లించడం జరుగుతుందన్నారు. ఇటీవల ప్రారంభించిన ఆధునిక కూరగాయల మార్కెట్‌లో దుకాణాలను బహిరంగ వేలం వేసే సందర్భంగా 12 నెలలకు సంబంధించిన కిరాయి మొత్తాన్ని డిపాజిట్‌గా వ్యాపారల నుంచి స్వీకరించేందుకు సభ్యుల అనుమతి కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ జాకీర్ హుస్కేనస్, డీఈ రసూల్, ఏఈ సురేష్, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీల్లో విజేత గుంటూరు జిల్లా



వృషభాల యాజమానికి నగదు అందజేస్తున్న దృశ్యం

ప్యాపిలి: మండల పరిధిలోని పోతుదొడ్డిలో నిర్వహించిన బండలాగుడు పోటీల్లో గుంటూరు జిల్లా కొండయ్యపాలెం జీపీ చౌదరికి చెందిన వృషభాలు విజేతగా నిలిచి రూ. 40 వేలు కైవసం చేసుకున్నాయి. అదేవిధంగా ఆయన వృషభాలు తృతీయ బహుమతి రూ. 20 వేలు గెలుచుకున్నాయి. మౌలాలి స్వామి ఉరుసు సందర్భంగా మంగళవారం నిర్వహించిన ఈ పోటీలకు వివిధ జిల్లాల నుంచి వృషభరాజములు పోటీల్లో పాల్గొన్నాయి. నంద్యాల జిల్లా పంచలింగాల బైరపోగు వృషభాలు ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 30 వేలు గెలుచుకున్నాయి. గుంటూరు జిల్లా పుచ్చకాయల శేషాద్రిచౌదరికి చెందిన వృషభాలు నాలుగో స్థానంలో నిలిచి రూ. 10 వేలు గెలుపొందాయి. వృషభరాజముల యాజమాన్యాలకు గ్రామ పెద్దలు కృష్ణమూర్తి, రంగనాయకులు, నారాయణస్వామి, రాముడు, ఓబులేసు, దాసన్న, రాముడు, ఆదినారాయణ, ఓబులరెడ్డి, రంగారెడ్డి తదితరుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.